




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 8-7-2026 | www.prajajyothinews.com | పేజీలు : 8


# ఆశా వర్కర్లకు పీఆర్సీ అమలు చేయాలి

**- సీఐటీయూ జిల్లా నాయకుడు**

**ఎస్కే యాకూబ్**

**గరిడేపల్లి,జూలై 07(ప్రజా జ్యోతి):** ఆశా వర్కర్లకు పీఆర్సీ అమలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే యాకూబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్డీసీ సర్వే,పల్స్ పోలియో, అల్బెండజోల్ కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.

మిగతా 2లో...

–కంది, జొన్న సాగును ప్రోత్సహించాలి

యూరియా, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

వర్షాభావ పరిస్థితులకు రైతులు సిద్ధంగా ఉండాలి

ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలి

రైతులు ఒకే పంటపై ఆధారపడొద్దు

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు

# అవగాహన కల్పించాలి

**నల్గొండ జులై 7,(ప్రజా జ్యోతి ):** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా కంది, జొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.

2 లో..



## భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసిన రాజ్యాధికార సమరభేరి సభ

**–టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**

4



## గంజాయి కేసును చేదించిన
# వన్ టౌన్ పోలీసులు

**ఆరుగురు నిందితుల నుండి 4.3 కేజీల గంజాయి స్వాధీనం**

**గంజాయికి బానిసలైన మరో ముగ్గురిని**

**డి - అడిక్షన్ సెంటర్ కు తరలింపు**

మిగతా 2లో...

## ఓటర్ల సందేహాల కోసం
# హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**- ఓటరు జాబితా పరిశీలన,ఫారమ్‌ల భర్తీపై నివృత్తి**

**- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 07(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఎదురయ్యే సందేహాలను తీర్చేందుకు,ఎన్యుమరేషన్ ఫారమ్ నింపే విధానంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు.

మిగతా 8లో...



# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

-కంది, జొన్న సాగును ప్రోత్సహించాలి

యూరియా, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

వర్షాభావ పరిస్థితులకు రైతులు సిద్ధంగా ఉండాలి

ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలి

రైతులు ఒకే పంటపై ఆధారపడొద్దు

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




**నల్గొండ జులై 7,(ప్రజా జ్యోతి ):** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా కంది, జొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో విత్తనాలు, యూరియా, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టి, ఆగస్టు 5 నాటికి కనీసం 75 శాతం నమోదు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పీఆర్సీ అమలు చేయాలి

**- సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్**



**గరిడేపల్లి,జూలై 07(ప్రజా జ్యోతి):** ఆశా వర్కర్లకు పీఆర్సీ అమలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌డీసీ సర్వే,పల్స్ పోలియో, అల్బెండజోల్ కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఎన్నికల ముందు ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల కనీస వేతనం ఇస్తామని హామీ ఇచ్చినా,రెండున్నరేళ్లు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు.హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కడప నాగమణి, పోలేపల్లి భూబొమ్మ, స్వర్ణ, సుజాత, లత, ధనలక్ష్మి, ప్రమీల, పద్మ, భవాని, సైదమ్మ, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య భజన బృందానికి తృతీయ బహుమతి




**హుజూర్ నగర్ జూలై 07 (ప్రజా జ్యోతి):** ఖమ్మం పట్టణంలోని రామగిరి రామాలయం ఫంక్షన్ హాల్‌లో శ్రీ అవధూతేంద్ర సరస్వతి దివ్య పాదపద్మాల సాక్షిగా నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీ అన్నమయ్య భజన బృందం తృతీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా బృందానికి రూ.10,000 నగదు పారితోషికాన్ని కార్యక్రమ నిర్వాహకులు పేరం నవీన్ ఆధ్వర్యంలో ప్రముఖులు శతసహస్ర ప్రతిష్ఠాపకులు వాసుదేవాచార్యులు, రామగిరి రామాలయ ప్రధానార్చకులు నరసింహాచార్యులు, భద్రాచల ఆస్థాన విద్వాంసులు లక్ష్మణ నంద, టీటీడీ ప్రచారకర్త దశరథ్, అయ్యప్ప భక్తిగీతాల గాయకులు డప్పు శ్రీను, భాస్కర్ గురుస్వామి, ఖమ్మం జిల్లా హనుమాన్ చాలీసా గాయకులు వనం సూర్యం అందజేశారు.కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి గురువులు చప్పిడి బిక్షం, పెద్దలు బాచిమంచి కొండయ్య, ఆకుల రాము, వెన్న పద్మ, పారేపల్లి సరస్వతి, భద్రయ్య చారి, సభ్యులు బద్రీనాథ్, పెద్ది పుష్ప, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం**



**గరిడేపల్లి,జూలై 07(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ జెండా ఆవిష్కరణతో పాటు జన్మదిన వేడుకలు జరిపి, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు,స్లేట్లు పంపిణీ చేశారు.కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాతంగి రాములు మాట్లాడుతూ, మూడు దశాబ్దాల నిరంతర ఎమ్మార్పీ ఎస్ ఉద్యమ ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు.ఆ ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి అందాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.విద్య ద్వారానే ఆత్మ గౌరవంతో పాటు ఉద్యోగ,వ్యాపార, రాజకీయ రంగాల్లో ఎదిగి రాజ్యాధి కారాన్ని సాధించగలమని ఆయన అన్నారు మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్,స్వప్న సహకారంతో పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్,మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సైదులు సువార్త,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్,జైభీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, బచ్చలకూరి నాగార్జున,కొత్తపల్లి నాగరాజు,వార్డు సభ్యుడు కొత్తపల్లి వెంకన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు,యువజన సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సమర గీతం అరుణోదయ నాగన్న



**కోదాడ టౌన్, జూలై 07 (ప్రజా జ్యోతి):** స్థానికలాల్ బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో, అరుణోదయ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ప్రజా వాగ్గేయకారుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న, ది 03-07-2026 న అమరత్వం చెందారు. ఆయన మృతికి సంతాపంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం రాజారాం గ్రామంలో జన్మించాడని అన్నారు. విప్లవోద్యమాలకు కేంద్ర బిందువైన ఆ గ్రామంలో అనేకమంది ప్రభావంతో విప్లవోద్యమ బాట పట్టాడని తెలియజేశారు. అమోఘమైన కంఠంతో అరుణోదయ ఆది నాయకులలో ఒకడిగా ఎదిగాడని, అనేక ఉద్యమాలలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన పాటగాడని తెలియజేశారు. పుట్టింది పేద కుటుంబంలో అయినా ఆస్తుల కోసం ఆశపడకుండా ఆశయాల కోసం పాటుపడిన నిస్వార్థ ప్రజా కళాకారుడని కొనియాడారు. తన జీవితంలో అనేక కష్ట నష్టాలు, ఇబ్బందులు, నిర్బంధాలు ఎదురైనా కలత చెందక కడవరకు కథనరంగంలో నిజమైన కమ్యూనిస్టుగా నిలిచాడని, కళకల కోసం కాదని కళ ప్రజల కోసమని నమ్మిన ఆచరణశీలి అని వివరించారు.తన మధుర కంఠం తో ఎన్నో పాటలకు ప్రాణం పోసాడని, అమరుల త్యాగాలను గానం చేసాడని అన్నారు.ఆయన మృతి ప్రజా సాంస్కృతిక రంగానికి తీరనిలోటు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, వీరబాబు, విజయ్, నరసింహారావు, రవితేజ, సాలమ్మ, ఖాసిం, చోటు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి జడ్పీ హైస్కూల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ



**నాంపల్లి, జులై ,07(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో పాఠశాలలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు, విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య, పరిశుభ్రత పనులు ముమ్మరంగా చేపట్టారు. పిచ్చి మొక్కలు తొలగించారు. కోతులు, పందులు బెడద లేకుండా తగు చర్యలు చేపట్టారు. గ్రామంలో వీధిలైట్లు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బుర్రి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



నాంపల్లి, జులై , 07 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నందు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బుషిపాక నరేష్ మాదిగ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులలోని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ దక్కేలా చూడడంలో ఆయన పాత్ర అపారం. సామాజిక సేవలో న్యాయం కోసం ఆయన చేసిన సేవలకు గాను 2025లో భారత ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. మాదిగల ఐక్యత కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బుషిపాక ఏడుకొండలు, ఎద్దుల యాదగిరి, గాదెపాక రాజు, బుషిపాక ప్రవీణ్, బుసిపాక ఏలియా, పల్లెటి వినోద్ కుమార్, బుషిపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ముందుకు రావాలి

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**శివాని సేవాస్ఫూర్తిని అభినందించిన ఎమ్మెల్యే**



మిర్యాలగూడ, జులై 07,( ప్రజాజ్యోతి ): అంగవైకల్యానికి కృంగిపోకుండా... అవకాశాలను సద్వినియోగం చేసుకొని పీజీ పూర్తి చేసి.. ఇంటికి పరిమితమైనప్పటికీ తన శక్తి కొలది అంతో..ఇంతో సామాజిక సేవ చేయాలన్న తలపుతో... పట్టణంలో అమలైతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (సర్) లో అయోమయంలో ఉన్న ఓటర్లకు అవగాహన కల్పిస్తూ... వారి కెన్యుమరేటర్ ఫారాలను నింపుతూ బంగారుగడ్డ కు చెందిన దివ్యాంగురాలు శివానిని ప్రత్యేకంగా అభినందించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్).మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం నిర్వహణను పరిశీలిస్తున్న సందర్భంగా 29వ వార్డు బంగారుగడ్డకు చెందిన దివ్యాంగురాలైన యువతిసుంకోజు శివాని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదనే లక్ష్యంతో శివాని స్వయంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఓటు ప్రాధాన్యతను వివరించడం తోపాటు సర్ దరఖాస్తు ఫారాలను నింపుతూ సేవలందిస్తుండటం అభినందనీయమనిఎమ్మెల్యే కొనియాడారు. ఇప్పటికే దాదాపు 1200 సర్ ఫారాలను స్వయంగా నింపి ప్రజలకు సహకారం అందించడం ఆమె సామాజిక బాధ్యతకు నిదర్శనమని ప్రశంసించారు.శివాని సమాజం పట్ల చూపుతున్న బాధ్యతకు, అంకితభావానికి ఆకర్షితులైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆమె విద్యార్హతలు తెలుసుకొని,పీజీ (ఎం.కాం) పూర్తిచేసిన విషయాన్ని తెలుసుకుని,వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్ లో మాట్లాడి పరిస్థితి వివరించారు. ఆమెకు తగిన ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో మంచి ఉద్యోగ అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సర్ కార్యక్రమంలో పాల్గొంటున్న బి ఎల్ ఓ లు,బి ఎల్ ఏ లు, ప్రజాప్రతినిధులు అందరూ శివానిని ఆదర్శంగా తీసుకుని ప్రతి అర్హులైన ఓటరును జాబితాలో పేరు నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. అంగవైకల్యాన్ని అధిగమించి సమాజం కోసం సేవ చేస్తున్న శివాని వంటి యువత సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఇటువంటి సేవా భావాన్ని ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ జావీద్, ఆలగడప గిరి తదితరులు ఉన్నారు.

## షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సభ్యుడిగా నియామకం ఎమ్మెల్యే మందుల సామేలుకు ఘన సత్కారం

**- అసెంబ్లీ ప్రాంగణంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకుల అభినందనలు**



నాగారం జులై 07 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సభ్యుడిగా నియమితులైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోనిఅసెంబ్లీప్రాంగణంలోమర్యాదపూర్వకంగా కలిసిన తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గస్థాయి నాయకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలుకు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సభ్యుడిగా నియామకం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం, ముఖ్యంగా షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం ఆయన మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామెల్ పై అనుచిత వ్యాఖ్యలు సహించం

**- పార్టీ నిర్ణయాలను గౌరవించాలి- ఈటూరు సర్పంచ్ వంగూరి దామోదర్**



నాగారం జులై 07 ప్రజా జ్యోతి: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై అనుచిత వ్యాఖ్యలు నిరాధార ఆరోపణలు, చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈటూరు గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ అన్నారు.మంగళ వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ప్రకటించిన అనంతరం పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా ధర్నాలు నిర్వహించడం విచారకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అని, అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాలను ప్రతి నాయకుడు, కార్యకర్త గౌరవించాలని సూచించారు. అధికారికంగా నియామకం జరిగిన తర్వాత కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం కార్యకర్తల్లో అయోమయం సృష్టించే చర్య అని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యే మందుల సామెల్ ఎన్నికైన నాటి నుంచి తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.పార్టీ బలోపేతమే అందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు.

## కాపుగల్లు జడ్పీహెచ్ఎస్ లో 'పోలీస్ ప్రజా భరోసా'

**- డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన-యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**-కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి-సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**




కోదాడ రూరల్, జులై 7 (ప్రజాజ్యోతి): జిల్లా ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు, కోదాడ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "పోలీస్ ప్రజా భరోసా" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కళాబృందం ఆటపాటలతో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు షీ టీమ్స్ పనితీరుపై విద్యార్థిని, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లా ఎస్పీ కె. నరసింహ నాయకత్వంలో నకిలీ విత్తనాలు, సైబర్ నేరాల అదుపు, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనల అమలు, గంజాయి నిర్మూలన మరియు షీ టీమ్స్ ద్వారా మహిళల రక్షణకై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత సాంకేతిక కాలంలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను కేవలం చదువులకే సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల బారిన పడి మోసపోవద్దని సూచించారు. అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నెంబర్లు, ఓటీపీ లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు వచ్చే తెలియని బ్లూ లింకులను క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దన్నారు. ఒకవేళ సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వేధింపులు ఎదురైతే 100 కి సమాచారం అందించాలని కోరారు.ముఖ్యంగా ఆడపిల్లలను, మహిళలను ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే భయపడకుండా కోదాడ షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం అందించి రక్షణ పొందవచ్చని భరోసా ఇచ్చారు. యువతరం చెడు వ్యసనాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.?ఈ అవగాహన కార్యక్రమంలో కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు, గ్రామ పోలీస్ అధికారి కానిస్టేబుల్ అల్వాల సతీష్, చైల్డ్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ జ్యోతి, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, సత్యం, చారి, కృష్ణ, నాగార్జున, గురులింగం, పాఠశాల అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్ఐ కృష్ణారెడ్డిపై సస్పెన్షన్ వేటు

**-ఉన్నతాధికారుల నిర్ణయంపై టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న హర్షం**




**మర్రిగూడ, జులై 07(ప్రజాజ్యోతి ):** బాధితులపై అక్రమ కేసులు బనాయించడం, అవినీతి,అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న గతంలో మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వర్తించిన కృష్ణారెడ్డిపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారని టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న అన్నారు. కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం శాఖాపరమైన క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఈ తుది నిర్ణయం తీసుకున్నారని,కొన్ని రోజుల క్రితమే ఆయన్ను నల్గొండ వీఆర్ కు అటాచ్ చేయగా, తాజాగా సస్పెండ్ చేసినట్లు ఆరోపించారు. కాగా, కృష్ణారెడ్డి స్థానంలో మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాంబాబును ఇప్పటికే మర్రిగూడకు బదిలీ చేసిన సంగతి తెలిసిందే.పోలీస్ శాఖ ప్రతిష్టను దిగజార్చారు: దోమల వెంకన్నఎస్ఐ కృష్ణారెడ్డి సస్పెన్షన్ పట్ల టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా సమస్యలను గాలికొదిలేసి, బాధితులపైనే అక్రమ కేసులు బనాయిస్తూ పోలీస్ స్టేషన్‌ను అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఎస్ఐ కృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవడం అభినందనీయం. పోలీస్ శాఖ ప్రతిష్టను దిగజార్చిన ఇలాంటి అధికారిపై వేటు పడటం వల్లనైనా మర్రిగూడలో అక్రమ దందాలు, మాఫియాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.?బాధితులకు న్యాయం చేస్తూ, అవినీతి రహిత పాలన అందించే అధికారులను ప్రజలు ఎప్పుడూ స్వాగతిస్తారని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్‌ను పక్కదారులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**-తహసీల్దార్ వాసిమాళ్ల సరిత**



**మునగాల, జులై 7 (ప్రజా జ్యోతి):** మునగాల మండలంలోని బరాకత్‌గూడెం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మునగాల తహసీల్దార్ వాసిమాళ్ల సరిత మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు, బీఎల్ఏలకు పలు సూచనలు చేశారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి ఓటరు వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని ఆమె సూచించారు. ఓటర్లకు కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని, వివరాలు తెలియని వారికి స్వయంగా వివరించి దరఖాస్తుల పూరణలో సహాయం చేయాలని ఆదేశించారు.అలాగే బీఎల్‌వోలు సేకరించిన ఓటరు వివరాలను ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు గ్యారా సుధారాణి, షేక్ షబానా, ఓటర్లు బండారు గురవయ్య, రాయిరాల సుమన్, మాదాసు రాం తేజ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసిన రాజ్యాధికార సమరభేరి సభ

**-టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 07(ప్రజాజ్యోతి):** ఇటీవల భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి సభ బడుగు, బలహీన వర్గాల సమాజానికి కొత్త దిశను చూపిందని, ఆ సభ ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా ప్రకటించిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఆర్పీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితం ప్రజా చర్చ నుంచి దూరమైన భూ సమస్యను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మళ్లీ ప్రజల ముందుకు తీసుకువచ్చి రాజకీయ ఎజెండాగా మార్చారని పేర్కొన్నారు.భూములను ఆక్రమించి, వాటి ద్వారా సంపదను కూడబెట్టిన ఆధిపత్య వర్గాలు ఆర్థిక, రాజకీయ అధికారాన్ని తమ చేతుల్లో కేంద్రీకరించుకున్నాయని అన్నారు.భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని, సామాజిక ఆధిపత్యానికి మూలాధారమని అన్నారు.అక్రమంగా కూడబెట్టిన భూములను గుర్తించి భూమి లేని పేదలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతోనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ అంశాన్నే భువనగిరి సభ ప్రజల ముందు స్పష్టంగా ఉంచిందన్నారు.సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, జనాభాకు తగిన రాజకీయ వాటా సాధించే దిశగా ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువత, కార్యకర్తలు గ్రామ గ్రామాన భువనగిరి సభ సందేశాన్ని తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత చర్చకు దారితీయాలని, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.తీన్మార్ మల్లన్న నాయకత్వంలో సామాజిక న్యాయం ఆధారంగా తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని, భువనగిరి సభ ఆ లక్ష్యానికి నాంది పలికిందని పేర్కొన్నారు. భువనగిరి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నారాయణదాసు కవిత, ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరాల రమేష్ యాదవ్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్, బొమ్మగాని సైదులు, మామిడి శోభన్, బోడపట్ల మధు గౌడ్, లింగాల సైదులు, భారీ ఖాన్, వట్టె లింగరాజు, భారీ భాయ్,వెంకటేష్, విజయ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో ప్రమాదం శాత్తు కార్మికుడు మృతి

**పాలకవీడు, జూన్ 7(ప్రజా జ్యోతి ):** పాలకవీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో లైన్ -2 లోని ప్రీ హీటర్ టాప్ లో పైన కిలన్ ఫీడ్ బకెట్ ఎలివేటర్ దగ్గర పనిచేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు సోమవారం రాత్రి 9 గంటల సమయంలో జి ఎస్ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్కు రేపూరి గ్రామానికి చెందిన గోపి దగ్గర పనిచేస్తున్న అదే గ్రామానికి చెందిన భూతం వెంకట్రావు వయస్సు 45, తండ్రి నారాయణ అనే వ్యక్తి కి కప్లింగ్ తలకు తగలడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య భూతం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పాలకవీడు ఎస్సై ఆర్ కోటేష్ తెలిపారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 07(ప్రజాజ్యోతి):**ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ డిమాండ్ చేశారు.మంగళవారం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డీఆర్ఓ డి.ప్రేమ్ రాజుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బంటు సందీప్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని కొన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు.స్టేషనరీ పేరుతో పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు,ఐఐటీ,జేఈఈ మెయిన్స్,నీట్ కోర్సుల పేరుతో వేలాది రూపాయలను వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారని అన్నారు.పేద,మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పూర్తి స్థాయిలో విచారణ జరిపి అధిక ఫీజులు వసూలు చేస్తున్న,నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ విక్రయిస్తున్న విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోని,అధిక ఫీజులను నియంత్రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చామకూరి మహేందర్,లావూరి వాసు,బాదే అంజి, ఎలబోయిన వంశీ, వి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తా


**చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గండూరి రమేష్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 07(ప్ర జా జ్యోతి ):**సూర్యాపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి సభ్యులందరినీ కలుపుకొని కృషి చేస్తానని చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గండూరి రమేష్ అన్నారు.ఇటీవల జరిగిన సూర్యాపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు మంగళవారం కార్యాలయంలో సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గండూరి రమేష్,ఉపాధ్యక్షులుగా చిలివేరు నరసింహారావు,కార్యదర్శిగా భీమనపల్లి వెంకటేశ్వర్లు,కోశాధికారిగా ముషం హరిప్రసాద్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి షేక్ బాజీ తెలిపారు.అనంతరం డైరెక్టర్ల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా గండూరి రమేష్ బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు,డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ముషం యాదమ్మ,విడం నీరజ,పెద్ది శ్రీనివాస్,యాలగందుల లక్ష్మయ్య,యాలగందుల సాయి నేతతో పాటు సంఘ నాయకులు కడారి బిక్షం,బాల్నే మల్లయ్య,యాలగందుల సుదర్శన్,దూలం నగేష్,ఎస్. రాములు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 07(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లో డా.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ దళిత క్రైస్తవ రాష్ట్ర నాయకులు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ జూలై 7,1965న యల్లయ్యగా జన్మించిన మంద కృష్ణ మాదిగ ,అణగారిన మాదిగ సమాజం యొక్క హక్కుల కోసం పోరాడిన కార్యకర్త అతను 1980లలో కుల వ్యతిరేక కార్యకర్తగా ఉండి,1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి అతని కార్యకలాపాలలో కుల వివక్ష,పిల్లల ఆరోగ్యం మరియు ఉచిత గుండె ఆపరేషన్,వికలాంగుల హక్కుల పోరాటం కొరకు ఉద్యమం చేసి.కరంచేడు (1985) మరియు చుండూరు (1991) మారణకాండల తర్వాత బలం పుంజుకున్న విస్తృత పోరాటం చేసిన గొప్ప నాయకులు.ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ లో చింతాడ ఆనంద్ విషయం లో దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ ఎత్తివేయడం పై దేశవ్యాప్తంగా దళితులకు జరుగుచున్న అన్యాయం పై ప్రస్తుతం దళిత క్రైస్తవ ఉద్యమంనకు ఊపిరి పోసిన డా.పద్మ శ్రీ.మంద కృష్ణ మాదిగ అనీ అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు సంసోన్,సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షులు రెవ.డా.జలగం జేమ్స్,బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లి వ్యాపారవేత్తను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నార్కట్‌పల్లి, జులై 7 ( ప్రజా జ్యోతి ):నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్ ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారం దయాకర్ గారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు.

# పల్లెర్ల చేనేత సంఘం అధ్యక్షుడిగా పాడుగు వెంకటేశం



ఆత్మకూరు,జులై 7 (ప్రజాజ్యోతి) : ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేయగా, అధ్యక్షుడిగా పాడుగు వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా కందగట్ల వెంకటేశం, కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్, కోశాధికారిగా సాయిని పురుషోత్తం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాడుగు వెంకటేశం మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్, మాజీ పాలకవర్గ సభ్యులు, చేనేత సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎస్ఐఆర్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య

మునగాల, జూలై 7 (ప్రజా జ్యోతి): మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు కాసర్ల కోటయ్య మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను ప్రతి గ్రామంలో పకడ్బందీగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు, బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు), పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటరికి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఎవరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండల శ్రీను, మండల గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధ రావు, పనస విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -మందకృష్ణ పుట్టినరోజున రోగులకు పండ్ల పంపిణీ

పెన్‌పహాడ్, జులై 7(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఒగ్గ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేసి సేవాగుణాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కొండేటి గోపి మాట్లాడుతూ.. ఎదుమూడి గ్రామంలో కేవలం 10 మందితో మొదలైన ఎమ్మార్పీఎస్ ప్రస్థానం, నేడు దేశవ్యాప్తంగా విస్తరించి బడుగు, బలహీన వర్గాల గొంతుకగా మారిందన్నారు. వికలాంగులు, వితంతువుల పింఛన్లు మరియు గుండె జబ్బుల బాధితుల కోసం 'ఆరోగ్యశ్రీ' పథకం సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ సామాజిక పోరాటాలదేనని కొనియాడారు. మందకృష్ణ మాదిగ తన కుటుంబానికి దూరంగా ఉంటూ, జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతున్నారని, ఆయన నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మాతంగి సైదులు, నాయకులు దాసరి శీను, కత్తి రవీందర్, నగరగంటి సైదులు, ఒగ్గ గోపి, కొండేటి లచ్చయ్య, కొండేటి వెంకట్, నల్ల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌డీపీఎస్ పద్ధతిలో పత్తి సాగును విస్తృతంగా చేపట్టాలి

## -మండల వ్యవసాయ అధికారి బండారు శివ

నాంపల్లి, జులై, 07 (ప్రజా జ్యోతి): మండలంలో పత్తి పంటలో అధిక దిగుబడులు, తక్కువ సాగు వ్యయం మరియు మెరుగైన ఆదాయం సాధించేందుకు రైతులు హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ హెచ్డిపిఎస్ పద్ధతిని అనుసరించాలని మండల వ్యవసాయ అధికారి బండారు శివ తెలిపారు. మంగళవారం మండలంలోని టి పి గౌరారంలో పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్డిపిఎస్ పద్ధతిలో పత్తి సాగును విస్తృతంగా చేపట్టాలి. సిఫారసు చేసిన మొక్కల మధ్య దూరం పాటించడం, సరైన సమయంలో విత్తనం వేయడం, సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ, సమగ్ర పురుగు యాజమాన్యం మరియు పంటను నిరంతరం పరిశీలించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో హెచ్‌డీపీఎస్ పద్ధతిపై క్షేత్ర ప్రదర్శనలు, రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తున్నామని తెలిపారు. నాంపల్లి మండలంలోని పత్తి రైతులందరూ వ్యవసాయ శాఖ సూచించిన హెచ్‌డీపీఎస్ విధానాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, రైతులు బుషిపాక యాదగిరి పాల్గొన్నారు.



# లింగోటం సిల్కుచేనేత సహకార సంఘం పాలకవర్గం ఏకగ్రీవం

నార్కట్ పల్లి, జులై 7 ( ప్రజా జ్యోతి): మండలం లోనిఏపీ లింగోటం గ్రామంలో సిల్క్ చేనేత సహకార సంఘం 11 మంది డైరెక్టర్ వేసినందుకుగాను ఇద్దరు డైరెక్టర్లు విరమించు కున్న అనంతరం 9 మందితో ఏకగ్రీవ గంజి రమేష్, గంజి రవీందర్, గంజి రామదాసు, గంజి లక్ష్మయ్య ,గంజి వెంకటేశం



,రుద్ర శ్రీనివాసు, భేతి వెంకన్న, మహిళా డైరెక్టర్లు గంజి శాంతకుమారి, రుద్ర సావిత్రమ్మ, మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గంజాయి కేసును చేదించిన వన్ టౌన్ పోలీసులు

### ఆరుగురు నిందితుల నుండి 4.3 కేజీల గంజాయి స్వాధీనం

### గంజాయికి బానిసలైన మరో ముగ్గురిని డి - అడిక్షన్ సెంటర్ కు తరలింపు

**మిర్యాలగూడ, జులై 07,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ కేంద్రంగా విచ్చలవిడిగా కొనసాగుతున్న గంజాయి విక్రయాలకు కళ్లెం వేశారు వన్ టౌన్ పోలీసులు. వారం క్రితమే ఓ ముఠాను పట్టుకొని నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు తిరిగి మంగళవారం మరో ముఠా ఆట కట్టించి ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 4.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా,జగ్గయ్యపేట మండలం, గంద్రయ్యకు చెందిన కన్నెగంటి ఈశ్వర గోపీనాథ్ అలియాస్ నాని ఈజీగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి వ్యాపారానికి అలవాటుపడ్డాడు. గతంలో అతనిపై సూర్యపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేసులు నమోదైనప్పటికీ గంజాయి వ్యాపారం ఆపకుండా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన ఎడవెల్లి సాయి మహేష్ అలియాస్ గని, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన మాచర్ల రాహుల్, నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె కి చెందిన కందుల శ్రీరామ్, కోదాడ పట్టణంలోని అజిత్ నగర్ కు చెందిన కుంచెం ధనుష్ లను పరిచయం చేసుకొని ఒరిస్సా నుండి గంజాయిని తీసుకువచ్చి వారి ద్వారా మిర్యాలగూడ,కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాలలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ ఉండేవాడు. ఈ క్రమంలో ఒరిస్సా నుండి 4.3 కేజీల గంజాయిని తీసుకువచ్చి మంగళవారం నాడు మిర్యాలగూడ పట్టణంలోని అగ్రిగోల్డ్ వెంచర్లు తన అనుచరులుగా అనుసరిస్తున్న వారికి ఇచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద గంజాయి, సెల్ ఫోన్లు, చిన్న కవర్లుగా



అమ్మేందుకు అనుకూలంగా ఉన్న ఫ్లిప్ కవర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వీరితోపాటు 2025లో గంజాయి కేసులు తప్పించుకు తిరుగుతున్న నేరేడుచర్ల కు చెందిన కణతి సాయిరాం ను అరెస్టు చేసినట్లు సీఐ నాగభూషణరావు తెలిపారు.గంజాయి కి బానిసలుగా మారిన ముగ్గురిని డి - అడిక్షన్ సెంటర్కు తరలింపు :- అక్రమ గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డ నిందితుల ద్వారా గంజాయి సేవనానికి బానిసలుగా మారిన ముగ్గురు వ్యక్తులు నేరేడుచర్ల కు చెందిన బండి లాలయ్య, కోదాడకు చెందిన కొత్త రోహిత్, యూపీ రాష్ట్రానికి చెందిన కమలేష్ లను బాధితులుగా గుర్తించి వారిని నల్లగొండలోని డి అడిక్షన్ సెంటర్ కు పంపించడం జరిగిందని సిఐ నాగభూషణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాకు వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించి సహకరించాలని పట్టణ పౌరులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శ్రీను, వెంకటేశ్వర్లు,హుస్సేన్, రమేష్ తదితరులున్నారు.

# ఎస్సీ అభ్యర్థులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### 8 రోజుల శిక్షణ,ఉచిత భోజనం,వసతి,ధ్రువపత్రం అందజేత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 07(ప్రజాజ్యోతి):** షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకతతో కూడిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం (ఈఎస్‌డిపి) నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణలో అగ్రో ఆధారిత ఉత్పత్తులు, హెర్బల్ కాస్మెటిక్స్, ఫ్యాషన్ గార్మెంట్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీతో పాటు ఇతర స్వయం ఉపాధి రంగాలకు సంబంధించిన అంశాలపై నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.శిక్షణ కాలవ్యవధి ఎనిమిది రోజులు కాగా,శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువపత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు. స్వయం ఉపాధి లేదా చిన్న వ్యాపారం ప్రారంభించాలనే ఆసక్తి గల అర్హులైన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు **https://tgscb-havitha.cgg.gov.in** పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.శిక్షణ సూర్యాపేట పట్టణంలోని అగ్రికల్చర్ ఫార్మర్స్ సెంటర్ (ఏ ఎఫ్ సి), వి.టి.రోడ్,భూమిరెడ్డి చిల్డ్రన్స్ హాస్పిటల్ పక్కన నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 07(ప్రజాజ్యోతి):** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని 25వ వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన



వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని అన్నారు.ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోర శబరి, సాయి, శివరాజు బోయిన సాయి, కోడి రాజేష్, నాగరాజు, వెన్నెల, రమణ, గౌతమ్, వెంకన్న, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్ధన చారి, సిహెచ్ శంకర్, నిస్సి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఆకర్షణీయంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అలంకరణ




**నార్కట్ పల్లి, జూలై 7 (ప్రజా జ్యోతి):** మంగళవారం సందర్భంగా నార్కట్ పల్లిలో స్ఫూర్తి కాలేజీ దగ్గర గురిజ అశోక స్వామి నిర్మాణం చేసినటువంటి శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మాత కాళీమాత దేవాలయంలో మంగళవారం రోజున ప్రత్యేకంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికిఆలయ వ్యవస్థాపకులు గురజఅశోక్ స్వామి అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పెల్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ మండపోరాధన అమ్మవారికి పంచామృత అభిషేకములు నూతన పట్టు వస్త్ర అలంకరణ పుష్పాలంకరణ చామంతి బంతి గులాబీ తులసి వేప మండల తోటి అమ్మవారిని భక్తులకు కనులవిందుగా అలంకరణ చేశారు. భక్తులు అలంకరణకు ముగ్దులై, గుగ్గిలం మైసాక్షి,పొగలతో అమ్మవారు కనుల పండువగా అలంకరించారు.పూనకాలతో అమ్మవారిని భక్తులు కొనియాడారు. జైమాత జై జై మాత అని నినాదాలు చేసారు.తరువాత తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు ఉత్తర పల్లి మణికంఠ చార్యులు, చోల్లేటి పవన్ కుమార్ శర్మ,నరేష్ శర్మ, ముసోజు నవీన్ శర్మ,భక్తులు గురిజ రామచంద్రులు, గురిజ క్రాంతి,ఉపేంధర్ చారి (చార్మి )పరమేష్, గణేష్,సంతోష్,లింగయ్య,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చండూరు జులై 7 (ప్రజా జ్యోతి):-** మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారపు యేసు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ సందర్భంగా ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ ఆకారపు యేసు మాదిగలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని మందకృష్ణ మాదిగ పుట్టినరోజును వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది 32 సంవత్సరాలుగా మాదిగల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించి పెట్టినటువంటి అభినవ అంబేద్కర్ మా మందకృష్ణ మాదిగ అని వాళ్లు కొనియాడారు అదే విధంగా ఈ సమాజంలో తాడిత పీడిత వర్గాలకు ఎన్నో పథకాలను కొట్లాడి సాధించి పెట్టినటువంటి మహానుభావుడు మందకృష్ణ మాది కాబట్టి ప్రతి సంవత్సరం జూలై 7వ తారీఖున అన్ని వర్గాల వారు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవాలని అవసరం ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు యాకూబ్, ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు పోలే సురేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి గుండెల శ్రవణ్ మాదిగ, బుషిపాక శంకర్ మాదిగ, గంటెకంపు అశోక్ మాదిగ,బుషిపాక సురేష్ మాదిగ, ఆకారపు చరణ్, సామలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు జిల్లా కొటేశ తదితరులు పాల్గొన్నారు.




## సర్ సవరణ ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**హాలియా,జూలై7(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పోలింగ్ బూత్ నంబర్ 165 ను సందర్శించి బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్యుమరేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుండి జూలై 24 వరకు నెల రోజులపాటు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. బిఎల్వో లు ఇంటింటికి ఇస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలలో పట్టణ ప్రజలు తమ పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలను జతపరచి అందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో సూపర్వైజర్లు,బిఎల్వోలు,స్థానిక ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రరావు నాయకత్వానికి ఏడాది

### రామాలయంలో ప్రత్యేక పూజలు





**కోదాడ టౌన్, జూలై 07 (ప్రజా జ్యోతి);** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నారపరాజు రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా కోదాడ పట్టణంలోని శ్రీరామాలయంలో మంగళవారం బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత చేరువై ప్రజాసేవలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామచంద్రరావు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతమవుతోందని పేర్కొన్నారు. కార్యకర్తల సమన్వయంతో పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు కృషి కొనసాగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని పార్టీ విజయాలను ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ జాయింట్ కన్వీనర్ వనం సుజాత, నల్గొండ జిల్లా కో-కన్వీనర్ కర్ర జానకిరామ్ రెడ్డి, ఎండోమెంట్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ బాణాల సాయి శర్మ, ఒరుగంటి కిట్టు, సూర్యాపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు జనార్దన్, కోదాడ పట్టణ అధ్యక్షుడు గోదేసు లక్ష్మణ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

### -అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

### -నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కేసులు నమోదు చేయాలి

**నల్లగొండ జూలై 7,(ప్రజాజ్యోతి ):** జిల్లాలో నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, డైరీలు, యూనిఫాంలు విక్రయిస్తూ విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పెంచిన ఫీజులను తగ్గించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం




నాయకులు వినయ్, శ్రీకాంత్, శివ, వాసు, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లబండ తండాలో ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు

**అనంతగిరి జూలై 07 :** మండల పరిధిలోని వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాలో గిరిజనుల ఆరాధ్య పండుగైనా సీత్ల భవానీ పండుగ వేడుకలను గిరిజనులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో సర్పంచ్ భూక్య శైలజ నాగరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సర్పంచ్ భూక్య శైలజ నాగరాజు మాట్లాడుతూ గిరిజనుల ప్రాముఖ్యతను తెలిపే సీత్లా భవానీ పండుగను ఖరీఫ్ పంటకు ముందుగా గిరిజనులు జరుపుకుంటామన్నారు. బంజారాల జీవనసరళిపై ఎంతో ప్రభావాన్ని చూపుతున్న ప్రత్యేక పండుగను గిరిజనులుఎంతోభక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామన్నారు. వరుణదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు, పశుపక్షాదులు ఆరాధ్యంగా ఉండాలని కోరుతూ ప్రతీ గిరిజన తండాల్లో సీత్లా భవానీ పండుగను జరుపుకుంటామన్నారు. పాడి పశువులకి ఎలాంటి వ్యాధులు రాకుండా పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఏడుగురు భవానీ దేవతల ప్రతిమలను తూర్పు అభిముఖంగా ప్రతిష్టించి



ప్రతిమలకు పూలు, ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పెళ్లికాని యువతులు ఏడుగురు భవానీ దేవతలకు బెల్లంతో వండిన నైవేద్యాన్ని సమర్పించి తమ కోరికలు తీరాలని దేవతలను వేడుకుంటారని చెప్పారు. సీత్లా భవానీ వేడుకలకు గ్రామంలోని వివిధ ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరై వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్పి ఆకస్మిక తనిఖీ



**ఆత్మకూరు, జూలై 7 (ప్రజా జ్యోతి ):** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ మంగళవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని జనరల్ డైరీ, వివిధ రిజిస్టర్లు, పెండింగ్ కేసుల వివరాలు, మాల్ఖానా, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పనితీరు, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిపై ఆత్మకూరు



ఎస్ఐ లక్ష్మీనారాయణ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, ఫిర్యాదుల స్వీకరణలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆదేశించారు. స్టేషన్‌లో పరిశుభ్రతను పాటించడంతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎస్ఐ లక్ష్మీనారాయణకు సూచించారు. తనిఖీ అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఓటర్ల సందేహాల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**ఓటరు జాబితా పరిశీలన,ఫారమ్‌ల భర్తీపై నివృత్తి-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 07(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఎదురయ్యే సందేహాలను తీర్చేందుకు,ఎన్యుమరేషన్ ఫారమ్ నింపే విధానంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు.2002 ఓటరు జాబితాలో వివరాల పరిశీలనతో పాటు ఇతర సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి ఈ కేంద్రం నిరంతరం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్‌తెలిపారు.ఓటరునమోదు,మార్పులు,చేర్పులు,ఎస్ఐఆర్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేయాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.కలెక్టరేట్ ఆఫీస్ హెల్ప్‌డెస్క్ 6281492368,ఎలక్షన్ డిటీ బి.భరత్ 9573085943,ఐటీ సపోర్ట్‌కె.రణదీప్ 9059170790 సెల్ నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా 2002 ఓటరు జాబితాలో తమ వివరాలు ఎలా ఉన్నాయో చూసుకోవాలని,ఎన్యుమరేషన్ ఫారమ్‌లను తప్పులు లేకుండా నింపేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు.పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

# క్రైస్తవ మైనారిటీలకు స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల ఆహ్వానం

**కుట్టు మిషన్, ఈ-బైక్ పథకాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు**

**నల్గొండ జులై 7,(ప్రజా జ్యోతి ):** తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి క్రైస్తవ మైనారిటీల కోసం కుట్టు మిషన్, చిన్న వ్యాపార యూనిట్లు, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాల కింద ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టీ. విజయేందర్ రెడ్డి తెలిపారు.కుట్టు మిషన్, చిన్న వ్యాపార యూనిట్లకు వయస్సు 21--55 సంవత్సరాల మధ్య, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాలకు 21--50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అర్హులైన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం సర్టిఫికెట్ పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలకు మించరాదని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు జూలై 18, 2026 సాయంత్రం 5 గంటలలోపు ‵ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మాదిగ దండోరా ఉద్యమం మాదిగల ఆత్మగౌరవాన్ని పెంచింది

**కోదాడ హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**అమరుల త్యాగఫలమే వర్గీకరణ ఫలాలు- చింతాబాబు మాదిగ**





**కోదాడ టౌన్, జూలై 07 (ప్రజా జ్యోతి):** ?మాదిగ దండోరా ఉద్యమం మాదిగల యొక్క ఆత్మగౌరవాన్ని పెంచిందని ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతాబాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా యువసేన అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతాబాబు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని, వారి త్యాగఫలమే నేడు వర్గీకరణ ఫలాలను అందుకోవడం అని గుర్తుచేశారు. సమాజంలో మాదిగల పట్ల ప్రభుత్వాలు తీసుకునే ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టడంలో ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఆరోగ్యశ్రీ సమస్యలపై, దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు ప్రశ్నించి, తిరగబడిన ఏకైక ఉద్యమం మాదిగ దండోరా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కలకొండ ఆదినారాయణ, జిల్లా నాయకులు బొల్లెపోగు స్వామి, కందుకూరి నాగేశ్వరరావు, నారకట్ల ప్రసాద్, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, కందుల విజయ్, సోమపంగు శ్రీను, బొల్లెబోగు చంటి, చింతా వినయ్, కర్ల సతీష్, కుడుముల వినయ్, టైగర్ గోపి, నవీన్, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**హాలియా,జూలై7(ప్రజా జ్యోతి):** పట్టణ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పోలేని యాదయ్య మాదిగ ముఖ్య అతిథిగా హాజరై దండోరా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల ఆస్తిత్వం,ఆత్మగౌరవం కోసం మంద కృష్ణ మాదిగ 32 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు.మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని గుర్తు చేశారు.ఈ వర్గీకరణ ఫలితాలను అందిపుచ్చుకొని మాదిగ ఉపకులాలు ప్రజలు విద్యా, ఉద్యోగ రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు గార్లపాటి మాదిగ, వెంకటయ్య,బూడిద విజయ్ కుమార్, పూర వెంకటయ్య, లింగాల విజయ్,బొంగరాల ఏసుదాసు కౌన్సిలర్,కొట్టేపాక కళ్యాణ్,చందు మాదిగ,ఊర శ్రీనివాసులు,రావులపాటి వెంకటేశ్వర్లు,పోలే నాగరాజు, బుస్సాక శ్రీను,యార్లపాటి, గోవర్ధన్,రామకోటి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# డీసీఈబీ సెక్రటరీగా చత్రు నాయక్‌కు కీలక బాధ్యతలు



**గరిడేపల్లి,జూలై 07(ప్రజా జ్యోతి):** జిల్లాలో విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన సీనియర్ ప్రధానోపాధ్యాయులు,గరిడేపల్లి మండల విద్యాధికారి(ఎంఈఓ) పానుగోతు చత్రు నాయక్ జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు.జిల్లా విద్యా వ్యవస్థలో అత్యంత కీలకమైన ఈ బాధ్యతలను జిల్లా విద్యాధికారి కే.అశోక్ అధికారికంగా ఆయనకు అప్పగించారు.జిల్లా స్థాయిలో నిర్వహించే కామన్ పరీక్షల ప్రణాళిక,సమన్వయం,పర్యవేక్షణ పారదర్శక నిర్వహణలో డీసీఈబీ సెక్రటరీ పాత్ర అత్యంత కీలక మైనది.అలాంటి బాధ్యత లు విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం,పరిపాలనా దక్షత కలిగిన చత్రు నాయక్ కు దక్కడం పట్ల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కే.అశోక్ మాట్లాడు తూ జిల్లాలో పరీక్షల నిర్వహణను నిష్పక్ష పాతంగా,పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో చత్రు నాయక్ సేవలు కీలకంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఈబీ సభ్యులు,జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, విద్యా శాఖ అధికారులు పాల్గొని చత్రు నాయక్ కు అభినందనలు తెలియజేస్తూ,ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాల ని ఆకాంక్షించారు.జిల్లా విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఆయన నాయకత్వం మరింత దోహదపడు తుందని అభిప్రాయపడ్డారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



**కోదాడ టౌన్ ,జూలై 07 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 204 వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు పి.లక్ష్మారెడ్డి, జానకమ్మ ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీఅధ్యక్షులుజూకూరిఅంజయ్య,అన్నదాననిర్వాహకులుడి.హనుమంతరావు,వి.కృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా.శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా పాల్గొన్నారు.